పత్ర సమర్పకులు పత్రాన్ని పంపించుటకు చివరి తేది : 31.01.2026

పరిశోధన పత్రాలు పంపవలసిన మెయిల్ : teliks2026@marisstella.ac.in

పరిశోధన పత్రాలను MS Word or Pagemaker లో Anu Priyanka Font లో 16 సైజులో టైప్ చేయవలెను. ఆంగ్లభాషలో వ్రాసేవారు Times New Roman 12 Font లో టైప్‌చేసి పంపవలెను. పత్రమును ఒరిజినల్ మరియు PDF లు పంపవలెను.

## నమోదు రుసుము

ఆచార్యులు అధ్యాపకులకు : 1200/-  పరిశోధక విద్యార్థులకు : 800/-

రిజిస్ట్రేషన్ కొరకు లింకు : https://forms.gle/1CT8Foc8VmQtLABf9

వాట్సాప్ గ్రూప్ లింకు : https://chat.whatsapp.comKnDDgJkwZHD8cqjwmwiPko?mode=hqrt1

***Publications***

**IJMER**

ISSN : 2277-7881

Peer Reviewed & Refereed International Journal

Impact Factor : 9.014

Book Soft Copy ఇవ్వగలము. Hard Copy కావలసిన వారు విడిగా సంప్రదించగలరు.

## నమోదు రుసుము చెల్లించు మార్గము

**Bank Details:**

| | |
|---|---|
| Account details | : 2985101002597 |
| Account Name | : Maris Stella College |
| Bank | : Canara Bank |
| IFSC Code | : CNRB0002985 |
| Branch | : Bharathi Nagar |

కార్య నిర్వహణ అధ్యక్షులు
డా|| సిస్టర్. లీనా క్వాడ్రస్
కరస్పాండెంట్

గౌరవ సలహాదారు
డా|| సిస్టర్. ఇన్నాసమ్మ గాదె
ప్రిన్సిపాల్

IQAC కో-ఆర్డినేటర్
డా|| డి. వాణిలత
కెమిస్ట్రీ శాఖాధ్యక్షులు

నిర్వహణ కమిటీ సభ్యులు

డా|| డి. రామకృష్ణ, సంస్కృత శాఖాధ్యక్షులు
డా|| వి.ఎన్. మంగాదేవి, తెలుగు శాఖాధ్యక్షులు
శ్రీమతి బి. కరుణ హారిక, హిందీ శాఖాధ్యక్షులు

కన్వీనర్
డా|| ఆర్. శ్రీనివాసరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్
తెలుగు విభాగం

సంచాలకులు
ఆచార్య మాడభూషి సంపత్ కుమార్
ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం,
నెల్లూరు

**సంప్రదించవలసిన చరవాణి : 99664 98749, 99859 95939**

सत्यमेव जयते

ఆహ్వానము

# మారిస్ స్టెల్లా కళాశాల
## (అటానమస్), విజయవాడ

మరియు

## ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు
## భారతీయ భాషా సంస్థ, మైసూర్

సంయుక్త నిర్వహణలో

# రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు

అంశం

# భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తేదీలు : 05, 06 ఫిబ్రవరి 2026 సమయం : ఉ|| 9.30 గం||ల నుండి
వేదిక : కాన్ఫరెన్స్ హాల్ BMP Block
మారిస్‌స్టెల్లా కాలేజి, విజయవాడ



నిర్వహణ

**తెలుగు విభాగం మరియు IQAC**
**మారిస్ స్టెల్లా కళాశాల (అటానమస్) విజయవాడ**

## కళాశాల గురించి:

మారిస్ స్టెల్లా కళాశాల 16 జులై 1962న విజయవాడలో స్థాపించబడిన మొట్టమొదటి మహిళా కళాశాల. 1877లో ఊటీ కమండ్‌లో బ్లెస్డ్ మేరీ ఆఫ్ ది పాషన్ స్థాపించిన క్యాథలిక్ శాఖకు చెందిన సొసైటీ ఆఫ్ ది ఫ్రాన్సిస్కాన్ మిషనరీస్ ఆఫ్ మేరీ (FMM) ద్వారా నిర్వహించబడింది. మహిళా విద్య కోసం అంకితమైన ఈ సంస్థను విజయవాడలోని పెద్దలు, ప్రముఖుల విజ్ఞప్తి మేర ఈ కళాశాలను స్థాపించారు. మారిస్ స్టెల్లా కళాశాల తమ మాతృసంస్థ ఆశయాలకు, ఆదర్శాలకు, లక్ష్యాలకు అనుగుణంగా నిరంతరం ఆదర్శ ప్రాయమైన విద్యా ప్రమాణాలను కలిగియుంది. మేధోపరమైన నైతిక, సామాజిక మరియు ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందించే సమగ్ర విద్యను అందిస్తుంది.

బలహీన బడుగు వర్గాల విద్యార్థుల సాధికారతను పెంచడానికి కట్టుబడి యున్న ఈ సంస్థ మారుతున్న కాలానికి అనుగుణంగా మరియు అభివృద్ధి చెందుతున్న ప్రపంచంవైపు నడిపించటం కోసం అవసరమైన జ్ఞానాన్ని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని యువతులకు అందిస్తుంది. ఈ కళాశాల 2003లో స్వయం ప్రతిపత్తి కళాశాల అయింది. 2006లో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (CBCS)ను స్వీకరించింది. న్యాక్ ద్వారా గుర్తింపు పొందిన మారిస్ స్టెల్లా కళాశాల ఉన్నత విద్యలో రాణించటాన్ని కొనసాగిస్తుంది. భారత ప్రభుత్వం యొక్క రూసా 2.0 గ్రాంట్‌ని స్వీకరించిన సంస్థగా పేరొందింది. ఈ సంస్థ పురోగతి ఆవిష్కరణ మరియు గుణాత్మకమైన పరివర్తనాత్మకమైన విలువలతో కూడిన విద్యను అందించడంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో కొనసాగుతుంది.

## తెలుగు విభాగం గురించి:

మారిస్ స్టెల్లా కళాశాల 1962లో ప్రారంభమైనప్పటి నుండి తెలుగు విభాగం అంతర్భాగంగానే ఉంది. ఆరంభంలో ముఖ్యంగా 1962 నుండి 1980ల వరకు చాలా మంది విద్యార్థులు తమ భాషా కోర్సుగా తెలుగును ఎంచుకున్నారు. నేటికి ఇది విద్యార్థులకు ఇష్టమైనదిగా కొనసాగుతుంది. విమర్శనాత్మక మరియు విశ్లేషణాత్మక ఆలోచనలతో పెంపొందించే లక్ష్యంతో తెలుగు శాఖ స్థాపించబడింది. విద్యార్థులకు బలమైన పునాదిని అందించడం, ఉన్నత విద్య మరియు సంపూర్ణ వ్యక్తిత్వం అవసరమైన జ్ఞానంతో విద్యార్థినులను సన్నద్ధం చేయడం. నేటి ప్రపంచంలోని అనేక సవాళ్ళను ఎదుర్కొనేలా యువతులలో చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని కలిగేలా అద్భుతమైన వాతావరణాన్ని సృష్టిస్తూనే ఉంది.

తెలుగు భాష మరియు సాహిత్యంలో నాణ్యమైన విద్య ద్వారా విద్యార్థులను ప్రేరేపించడం మరియు సాధికారత సాధించడం మా లక్ష్యం. అకడమిక్ ఎక్సలెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ మరియు తెలుగులో వినూత్న బోధనా పద్ధతులను అమలుచేస్తుంది.

## సదస్సు గురించి:

తెలుగు శాఖ అధ్వర్యంలో 'భారతీయ జ్ఞాన పరంపర – తెలుగు సాహిత్యం' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు వారితో సంయుక్తంగా నిర్వహిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

తెలుగు సాహిత్యంలో విశిష్టమైన భారతీయ జ్ఞానపరంపరకి సంబంధించిన అంశాలు ఉన్నాయి. తెలుగు కవులు, రచయితల రచనల్లో ఉన్న, భారతీయ జ్ఞాన పరంపరలను వెలికి తీయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుతం నిత్య నూతనమైన ఆవిష్కరణలు వెలువడుతున్న ఈ తరుణంలో భారతీయ జ్ఞాన పరంపరపైన మన దృష్టిని మరల్చడం. తెలుగు ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, పండితులు, కవులు, రచయితలు, రచయిత్రులు, సాహితీవేత్తలు భారతీయ జ్ఞాన పరంపరలో భాగమైన విజ్ఞానాన్ని గురించి చర్చించి, పరిశోధించి, పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని ఆశిస్తున్నాము.

## సదస్సు లక్ష్యాలు:

1. భారతీయ జ్ఞాన పరంపరలో భాగమైన తెలుగు సాహిత్యంను పరిరక్షించడం.
2. భారతీయ తెలుగు సాహిత్యంలో వెల్లివిరిసిన లౌకిక ప్రయోజనాలను గుర్తింపజేయడం.
3. భారతీయ జ్ఞానపరంపరలో భాగమైన తెలుగు సాహిత్య సంబంధ కళారూపాలను సమకాలీన సమాజానికి అందించడం.

## సదస్సు ఫలితాంశములు:

1. భారతీయ జ్ఞాన పరంపరలో భాగమైన తెలుగు సాహిత్యం పరిరక్షింపబడును.
2. తెలుగు సాహిత్యంలో వెల్లివిరిసిన లౌకిక ప్రయోజనాలు గ్రహింపబడును.
3. సంగీతం, నాట్యం, సాహిత్యాలలోని భారతీయ జ్ఞాన పరంపరలను భవిష్యత్ తరాలకు అందించబడును.

## పత్రసమర్పణకు పరిశోధన అంశాలు:

| | |
|---|---|
| తెలుగు సాహిత్యం – ధర్మశాస్త్రం | తెలుగు సాహిత్యం – రాజనీతిశాస్త్రం |
| తెలుగు సాహిత్యం – వేదాంతం | తెలుగు సాహిత్యం – న్యాయశాస్త్రం |
| తెలుగు సాహిత్యం – జ్యోతిష్యం | తెలుగు సాహిత్యం – యుద్ధతంత్రం |
| తెలుగు సాహిత్యం – గణితశాస్త్రం | తెలుగు సాహిత్యం – యోగశాస్త్రం |
| తెలుగు సాహిత్యం – సంగీతం | తెలుగు సాహిత్యం – విద్య |
| తెలుగు సాహిత్యం – పరిపాలనాశాస్త్రం | తెలుగు సాహిత్యం – అర్థశాస్త్రం |
| తెలుగు సాహిత్యం – వృక్ష జంతు శాస్త్రాలు | తెలుగు సాహిత్యం – కార్యనిర్వహణకళ (మేనేజ్‌మెంట్), |

తెలుగు సాహిత్యం–నాట్యకళ (నృత్తం–నృత్యం–నాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యం) మొదలగు అంశములు. పైన పేర్కొన్న అంశములే కాక భారతీయ జ్ఞాన పరంపరను గ్రహింపచేసే ఏ అంశమునైన పరిశోధన అంశంగా స్వీకరించి సమర్పించవచ్చును.

ఈ సదస్సులో ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, పండితులు, సాహితీవేత్తలు, ఔత్సాహికులు పాల్గొని పత్ర సమర్పణ చేయగలరని ఆశిస్తున్నాము.

## పత్ర సమర్పణకు నియమములు:

1. పరిశోధనా పత్రము పూర్వం ఎక్కడా ప్రచురింపబడి ఉండకూడదు.
2. పత్ర సమర్పణ వ్యాసం 3 నుండి 5 పేజీలు మించకూడదు.
3. ప్రవేశిక, ఉపశీర్షికలు, ముగింపు, ఆధార గ్రంథాలు వంటి అంశాలతో పత్రం పరిపుష్టంగా ఉండాలి.